# ప్రభుత్వ పాఠశాలకు ఎల్ఈడి టీవీని బహుకరించిన దాస నర్సయ్య

ప్రజా గొంతుక బచ్చన్నపేట మండలంవిఎస్ఆర్ నగర్ ప్రభుత్వ పాఠశాలకు ప్రముఖ వ్యాపార వేత్త దాస నర్సయ్య ఎల్ఈడి టీవీ బహుకరించారు. శుక్రవారం మండలంలోని విఎస్ఆర్ నగర్ గ్రామంలోని విఎస్ఆర్ నగర్ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలకు ప్రముఖ వ్యాపారవేత్త దాస నర్సయ్య వారి కుమారుడు దాస అరుణ్ తేజ జన్మదిన సందర్భంగా పాఠశాల కు అవసరం ఆయన విలువైన 40'కలర్ స్మార్ట్ ఫోన్ ఎల్ఈడి టీవీని బహుకరించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిధి గా విచ్చేసిన పిఎసిఎస్ చైర్మన్ పులిగిల్ల పూర్ణచందర్, కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు పి. చంద్రశేఖర్ మాట్లాడుతూ పాఠశాల బలోపేతానికి ఇలాంటి దాతలు ముందుకు రావాలని, ఈ సందర్భంగా నర్సయ్యని అభినందనలు తెలుపుతూ అరుణ్ తేజ్ కు జన్మదిన శుభాకాంక్షలు అందజేశారు.. దాతల సహాయం తోనే ప్రభుత్వ పాఠశాల అభివృద్ధి చెందుతాయని, ఇలాంటి అవకాశం మాకు అందించిన మాకు టీవీ ని బహుకరించిన దాస నర్సయ్య, పాఠశాల పక్షాన ప్రధానోపాధ్యాయులు దాస్యం వెంకట కృష్ణ ధన్యవాదములు తెలియజేసారు. ఈ కార్యక్రమంలో బచ్చన్నపేట వ్యాపారవేత్త పసునల రమేష్, అమ్మఆదర్శ పాఠశాల చైర్మన్ దీపారాణి ,ప్రాథమిక కట్కూర్ పాఠశాల ప్రధానోపాధ్యాయులు రవీందర్ రెడ్డి , అంగన్వాడీ టీచర్ హాజీరా, పాఠశాల ఉపాధ్యాయులు పి. రాజేందర్ కుమార్, టీవీ దాత శ్రీ దాస నర్సయ్య, దాస అరుణ్ తేజ్,విఎస్ఆర్ నగర్ గ్రామస్థులు, పాఠశాల విద్యార్థులు,విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.









# ఆడబిడ్డ వివాహానికి కానుక అందజేత

ప్రజా గొంతుక /బచ్చన్నపేట మండలం జనగామ జిల్లా, బచ్చన్నపేట మండలం ,కొన్నే గ్రామానికి చెందిన మల్గా భాగ్య సిద్దులు కూతురు కావ్య వివాహము ఆలేరు లక్ష్మీ గార్డెన్లో జరగగా వివాహానికి హాజరై వధూవరుని ఆశీర్వదించి పెళ్లి కానుకగా 5000ఐదు వేల రూపాయలు ఆ కోడూరుశివకుమార్ గౌడ్ అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిటిసి మల్ల సిద్ధిరాములు ఓరుగంటి ఐలయ్య పార్పెల్లి రాములు మలగ బాలయ్య కందుకూరి కనకరాజు తదితరులు పాల్గొన్నారు

